క్లుప్తంగా

మట్టి గణపతి విగ్రహాలనే విక్రయించాలి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ దుకాణదారులంతా మట్టి గణపతి విగ్రహాలనే విక్రయించాలని మున్సిపల్ కమిషనర్ కె. వీరారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ అధికారులు పట్టణ కేంద్రంలోని పలు వ్యాపారులకు మట్టి విగ్రహాలను విక్రయించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను తీసుకొచ్చి విక్రయించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలన్నారు.

బాధ్యతల స్వీకరణ


పద్మావతి

ఆలేరురూరల్ : ఆలేరు ఏడీఏగా పద్మావతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆలేరు ఏడీఏగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు భువనగిరికి బదిలీపై వెళ్లారు. యాదగిరిగుట్టలో విధులు నిర్వహించిన పద్మావతి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఏడీఏ పద్మావతిని పలువురు ఏఈఓలు, ఏఈఓలు కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు

భువనగిరి : విద్యుత్ శాఖలోని టీజీఎస్‌పీడీసీఎల్ పరిధిలో ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియకు ఉత్తర్వులు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎండీ ముషరఫ్ ఫరూక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ బాలచంద్రుడు, వీఏఓఏటీ అధ్యక్షుడు టీవీకే చారి, కార్యదర్శి వాసు, మోతిరాం, శ్రీనివాస్‌రావు, శ్రీదేవి, స్వరూప, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని ఆందోళన చెందొద్దు

అడ్డగూడూరు : రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందొద్దని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత ఉన్న రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందన్నారు. బ్యాంకుల తప్పిదాలు, సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమ్మయ్య, భిక్షంరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు గ్రీవెన్స్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలి

చౌటుప్పల్ : అర్హులైన రైతుల రుణమాఫీ కాకుంటే గ్రీవెన్స్ సెంటర్లలో దరఖాస్తులు ఇవ్వాలని మండల నోడల్ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. వ్యవసాయ కార్యాలయంలో గురువారం రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

రీజనల్ రింగ్ రోడ్డు డిజైన్ మార్చాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

చౌటుప్పల్ : రీజనల్ రింగ్ రోడ్డు డిజైన్‌ను మొదటిసారి రూపొందించిన ప్రకారంగా రోడ్డు నిర్మించి తమకు న్యాయం చేయాలని కోరుతూ జయభూమి వెంచర్‌లోని ప్లాట్ల బాధితులు గురువారం ఆర్డీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ శ్రీనివాసకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న హద్దులు కేవలం 100ఫీట్లు తూర్పువైపుకు మారిస్తే ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు.

మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని..

చౌటుప్పల్ : రీజనల్ రింగు రోడ్డులో భూములు, ఇళ్లు, ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు మార్కెట్ రేట్ ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ పలువురు బాధితులు, నాయకులు గురువారం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహ, ఉష్కాగుల రమేష్, జాల వెంకటేష్, సందగళ్ల మల్లేష్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, యాదయ్య, మైసయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు గురువారం చౌటుప్పల్–మునుగోడు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

మడుగులను తలపిస్తున్న రోడ్లు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. ఏ చిన్నపాటి వర్షం కురిసిన రోడ్లపై ఏర్పడిన గుంతలు నిండి మడుగులను తలపిస్తున్నాయి. దీంతో ఆయా మార్గాలలో వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా పెద్దరావులపల్లి–రేవనపల్లి రోడ్డు, మామిళ్లగూడెం –గుర్రాల దండికి వెళ్లే రోడ్డు మార్గాలలో అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.


గుంతలమయంగా మారిన మామిళ్లగూడెం-గుర్రాలదండి రోడ్డు


రేవనపల్లి శివారులో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షపు నీరు


గౌస్‌కొండ శివారులో..


పెద్దరావులపల్లి సమీపంలో ఇలా..

జలశక్తి అభియాన్ కేంద్ర బృందం పర్యటన

సంస్థాన్ నారాయణపురం: జలశక్తి అభియాన్ కేంద్ర బృందం మండలంలోని పుట్టపాక, వాయిలపల్లి, రాచకొండ ప్రాంతాలను గురువారం సందర్శించారు. కేంద్ర జలశక్తి అభియాన్ బృందం నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ సౌరబ్ సింగ్, జలశక్తి అభియాన్ టెక్నికల్ అధికారి, కేంద్ర భూగర్భ జల శక్తి శాస్త్రవేత్త ఉపేంద్ర దోండేలు మండలంలోని పుట్టపాకలో పీఎంకేఎస్ నిధులతో నిర్మించిన ప్రయాణికుల షెల్టర్‌ను పరిశీలించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. వావిళ్లపల్లి గ్రామంలో రామస్వామి గుట్ట వద్ద పార్కులేషన్ ట్యాంక్, రాక్ ఫీల్ డ్యామ్‌ను సందర్శించారు. రాచకొండలో పురాతన మెట్ల బావిని పరిశీలించారు. ఐకేపీ కార్యాలయంలో సంఘబృందం సభ్యులతో సమావేశం నిర్వహించారు. పలు విషయాలపై చర్చించారు. పలు రికార్డులు పరిశీలించారు.


సంస్థాన్ నారాయణపురం: మొక్క నాటుతున్న జలశక్తి అభియాన్ బృందం

వారివెంట డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి, ఏపీడీ సురేష్, వాటర్‌షెడ్ పీఓ ఇనాయత్ అలీ, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, ఏపీఓ ప్రశాంతి, ఏపీఎం యాదయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యకారక కంపెనీలపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం: కాలుష్యకారక కంపెనీలపై చర్య తీసుకోవాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ గురువారం తహసీల్దారు శ్రీనివాసరావుకు వినతి తప్రతం అందజేశారు. కాలుష్య కారక కంపనీల కారణంగా మండలంలోని రంగాపూర్ చెరువులో చేపలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, మీనయ్య,లక్ష్మి, నాగమణి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అమ్మ పేరు మీద మొక్క నాటాలి

చౌటుప్పల్ రూరల్: ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండలవ్యాప్తంగా మొక్కలు నాటారు. ఆరెగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి మొక్క నాటి నీరు పోశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ రూరల్: ఆరెగూడెంలో మొక్క నాటుతున్న ఎంపీఓ అంజిరెడ్డి

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

అడ్డగూడూరు : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలో గురువారం నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత , రవీందర్ ప్రిన్సిపాల్ సరిత పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

ఆత్మకూరు(ఎం): ప్రతి గ్రామంలో వన మహోత్సవాన్ని నిర్వహించాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. గురువారం మండలంలోని సర్వేపల్లిలో నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ చెట్ల పెంపకంతో మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, టీఏ దంతూరి శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ దంతూరి శ్రీనువాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం): సర్వేపల్లిలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ రాములు నాయక్


అడ్డగూడూరు : మొక్క నాటుతున్న ఎంపీడీఓ శంకరయ్య

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

భూదాన్‌పోచంపల్లి : అర్హులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలు చూపుతూ రైతులకు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రూ.42వేల కోట్లకు కేవలం రూ. 17 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి రైతులను మోసం చేశారన్నారు. హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, నాయకులు రావుల శేఖర్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, బాల్‌నర్సింహ, బత్తుల శ్రీశైలంగౌడ్, పగిళ్ల సుధాకర్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, కల్కూరి శ్రీకాంత్, గునిగంటి మల్లేష్, పక్కీరు సుధాకర్‌రెడ్డి, దశరథ, కర్నాటి అంజమ్మ, సుమన్, పెద్దిరెడ్డి యాదగిరి, సీత శ్రవన్, రవి, ప్రభాకర్, బలరాం, మల్లయ్య పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్ : ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేయాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులందరికీ రుణాలను మాఫీ చేస్తామని ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాత్రం కొర్రీలు పెడుతుందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, నాయకులు గద్దం మురళీధర్‌రెడ్డి, వాకిటి భూపాల్‌రెడ్డి, ఎలువర్తి యాదగిరి, ఊడుగు మల్లేష్, ముప్పిడి శ్రీనివాస్, కొత్త పర్వతాలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుర్వి యాదయ్య, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, తాడూరి పరమేష్, నర్సింహ, బోరెం ప్రకాష్‌రెడ్డి, దుబ్బాక ఆకాష్‌రెడ్డి, యాదగిరి, వెంకటేశం పాల్గొన్నారు.

బీబీనగర్: రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట గురువారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, అంజయ్య, బాలచందర్, రవికుమార్, నగేష్, లక్ష్మీనారాయణ, లింగారెడ్డి, సంతోష్‌రెడ్డి, కిశోర్ పాల్గొన్నారు.

వలిగొండ : షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్,పనుమటి మమతా నరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి, ఏనుగు అంజి రెడ్డి, ఎండీ మద్దెల మంజుల, అఫ్రోజ్, వెంకటేష్, మోటే నర్సింహ, మీసాల శేఖర్, పసల అన్నమేరీ, వంగాలి భిక్షపతి, బొడ్డుపెల్లి కృష్ణ, గంగారాం రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్: ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న చింతల దామోదర్‌రెడ్డి


బీబీనగర్ : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమరభేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ.. సంక్షేమ హాస్టళ్ల సంరక్షణపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 28 వరకు నిర్వహించనున్న సమరభేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు అన్నారు. గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలో సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్ర 17 మండలాలు 600 కిలోమీటర్లు 6రోజుల పాటు సాగనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ రాజు రమణ రాహుల్ వెంకటేష్ బాబు పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి నిర్వహించనున్న సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎస్టీ హాస్టల్ ఎదుట ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాముని ప్రణయ్, కంతి విక్రమ్, మల్లికార్జున, సాయి తదితరులు పాల్గొన్నారు.

సెంట్రలైజ్ కిచెన్ విధానం రద్దు చేయాలి

భువనగిరి : సెంట్రలైజ్ కిచెన్ విధానం రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు మధ్యాహ్నం పథకం ఇస్తామనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. విద్యార్థుల తరగతులతో సంబంధం లేకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను రూ. 25లకు పెంచాలన్నారు.2 3 సంవత్సరాలుగా వంట కార్మికులుగా పనిచేస్తున్న వారిని వివిధ కారణాలతో తొలగించకుండా ప్రత్యేక జీఓ తీసుకరావాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు నెలకు రూ. 10వేలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 54200 మంది వంట కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు,మధ్యాహ్నం భోజనం పథకం జిల్లా కార్యదర్శి ముంతాజ్‌బేగం, రాజమ్మ, బుచ్చమ్మ, కృష్ణ, సుగుణ తదితరులు ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఎండీ ఇమ్రాన్

భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బోనాల వేడుకలను కనులపండువగా నిర్వహించారు. పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లు.. మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. ఆయా వేడుకల్లో తహసీల్దార్ లాల్ బహదూర్‌శాస్త్రి, మాజీసర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, ఆకవరపు మధుబాబు, మాజీఎంపీటీసీలు ఊట్కూరి శోభానర్సింహ, సాల్వేరు అశోక్, పంచాయతీ కార్యదర్శి ఖదీర్, గోదాసు సుగ్రీవులు, బందెల రాములు, వెంకటేశం, గరికె సత్యనారాయణ, వీరమల్ల వెంకటయ్య, సిందం లింగం, మిర్యాల మల్లేశం, లవనం ఉపేందర్, పాల్గొన్నారు.


రామన్నపేట : వెల్లంకిలో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని రెడ్లరేపాక, నాగారం గ్రామాల్లో గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

● అల్లుకున్న నిర్లక్ష్యం


ఆత్మకూరు(ఎం)లోని అంగడి వద్ద విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగజాతి మొక్కలు


ఆత్మకూరు(ఎం)లోని బునాదిగానికాల్వ వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం


కప్రాయపల్లి వద్ద..


రహీంఖాన్‌పేట వద్ద..

ఆత్మకూరు(ఎం) : మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్ల పక్కన , పంట పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలకు చెట్ల కొమ్మలు, తీగలు అల్లుకొని ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో అప్పుడప్పుడు విద్యుత్ సరఫరాకు అంతరా యం కలుగుతోంద ని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వైర్లకు చెట్ల తీగలు తగిలి విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉందని విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి ఇదొక నిలువుటద్దంగా మా రిందని పలువురు విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యు త్ శాఖ అధికారులు స్పందిం చి విద్యుత్ స్తంభాలకు అల్లుకుపోయిన వద్ద ఉన్న పిచ్చితీగెలను తొలగించాలని రైతులతో పాటు స్థానికులు కోరుతున్నారు.

వయ్యారిబామ మొక్కను నివారించాలి


అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

భువనగిరి రూరల్ : వయ్యారిబామ మొక్కను నివారించేందుకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని అగ్రికల్చర్ విద్యార్థులు అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి, తాజ్‌పూర్, వీరవెల్లి, చందుపట్ల గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం, ఏరువాక కేంద్రం, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వయ్యారిబామ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు, రైతులకు అవగాహన కల్పించారు. వయ్యారిబామ మొక్క వ్యవసాయం, పశువుల సంరక్షణ, మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పూజిత, జాన్సీ, దీప్తి, పూజ, సుభాషి, హర్షవర్ధని, భవ్యశ్రీ, నిఖిత, శ్వేంక, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బాలరాజుకు గాయాలు

మోత్కూర్ : తిరుమలగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య గురువారం జరిగిన ఘర్షణలో మోత్కూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న ఆయనను పలువురు నాయకులు పరామర్శించారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి రూరల్ : ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు సంబంధించి వాల్ పోస్టర్‌ను గురువారం ఇండియన్ లీగల్ ప్రొఫెసర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూస మల్లేష్ ఆవిష్కరించారు. గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎల్‌పీఏ రాష్ట్ర నాయకులు భిక్షమయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్ గౌడ్, మాదవ కృష్ణ, భిక్షమయ్య, సిద్దిరాములు, వెంకటేశ్వర్లు, కృష్ణ, శంకర్ గౌడ్, వెంకటేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు సన్మానం

యాదగిరిగుట్ట రూరల్: రుణమాఫీపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం రైతులతో కలిసి చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావు వాహనాన్ని మండలంలోని వంగపల్లి గ్రామ స్టేజీ వద్ద పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆపారు. ఈ సందర్భంగా హరీష్ రావును పలువురు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కానుగు బొట్టు రాజు గౌడ్, క్రిష్ణస్వామి, ఎండీ హబీబ్, సీస శేఖర్, తదితరులున్నారు.

ఆలేరురూరల్ : రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతూ ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును పలువురు బీఆర్ఎస్ నాయకులు కలిసి సన్మానించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ధర్నా కారణంగా ట్రాఫిక్ జామవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ సభ్యురాలు సోలిపురం భారతమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం పీఏసీఎస్ తరపున మృతురాలి కుటుంబానికి రూ.30వేల ఆర్థికసాయాన్ని పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బల్గూరి మదుసూదన్ రెడ్డి, సుబ్బూరు మహేందర్, సీఈఓ దంతూరి నర్సింహ, రాములు, కొండల్ రెడ్డి, కంకల కిష్టయ్య పాల్గొన్నారు. ఆకుతోటబావి తండాలో ఇటీవల మరణించిన కేతావత్ మంగ్త నాయక్ కుటుంబాన్ని గురువారం కస్తూరి ఫౌండేషన్ సభ్యులు, సోషల్ వర్కర్ కేతావత్ చిరంజీవి పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కేతావత్ మురళి, రాజు నాయక్, మహేందర్, పాండు, శ్రీనివాస్ ఉన్నారు.